కిందటి దుస్తులలో ఏదైతే కాలి చీలమండలముల కంటే దిగువగా ఉంటుందో అది నరకాగ్నిలో ఉంటుంది (నరకశిక్షకు గురవుతాడు)

అబూ హురరైరహ్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖనం : “ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం
ఇలా పలికినారు: "కిందటి దుస్తులలో ఏదైతే కాలి చీలమండలముల కంటే దిగువగా ఉంటుందో అది నరకాగ్నిలో ఉంటుంది (నరకశిక్షకు గురవుతాడు)" [ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ నమోదు చేసినారు:]

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పురుషులను ఇలా హెచ్చరించారు — ఒకరు ధరించే క్రింది దుస్తులు అంటే ప్యాంటు, లుంగీ లేదా క్రింది దేహాన్ని కప్పే ఇతర వస్త్రాలు, వారి కాలిచీలమండలము కంటే దిగువగా వేలాడకూడదు. ఎవరైనా తమ క్రింది దుస్తులను కాలిచీలమండలము కంటే దిగువగా వేసుకుంటే, ఆ భాగం నరకాగ్నిలో పడుతుంది. ఇది అతడు చేసిన పనికి శిక్ష.

http://www.sunnah.global/hadeeth/te/show/66386